గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 19-01-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-01-19 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-01-20 | 2024-01-21 | 2024-01-22 | 2024-01-23 | 2024-01-24 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.6 | 30.8 | 31.0 | 31.3 | 31.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.6 | 18.4 | 18.8 | 19.3 | 19.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 86 | 89 | 87 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 53 | 50 | 52 | 56 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 7 | 7 | 7 | 7 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 160 | 160 | 160 | 160 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 2 | 3 | 2 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 30-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుముడత ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లీ.నీటికి చొ.న. పిచికారి చేయాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఇంకా వరి నాట్లు చేపట్టని రైతులు దోమపోటు ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా • పొగాకు లద్దె పురుగు గ్రుడ్డు మరియు లార్వా దశలను ఏరి నాశనం చేయాలి. • ఎకరాకు 4 ఫిరోమోన్ ఎరల చొ.న. పొలంలో అక్కడక్కడా వుంచి పురుగు ఉధృతిని గమనించాలి. • పొలంలో ఎకరాకు 20 చొ.న. పక్షి స్థావరాలను ఏర్పరచాలి. • ఎన్.పి.వి. ద్రావణాన్ని ఎకరాకు 200 ఎల్.ఇ. చొ.న పంట పై పిచికారి చేయాలి. • పురుగు ఉధృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా. లీ. నీటికి (లేక) నొవల్యురాన్ 1 గ్రా. లీ. నీటికి లేక ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో సుడిదోమ ఆశించేందుకు అవకాశం వుంది. నివారణగా పైమెట్రోజిన్ 0.6 గ్రా. (లేదా) డైనోటిఫురాన్ 0.4 గ్రా. (లేదా) ట్రైఫ్లూమిజోపైరిమ్ 0.48 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| కంది | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అపరాలలో కాయ తొలిచే ఈగ ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా మొదటి విడతగా మోనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ., ఈగ ఉధృతి అధికంగా ఉన్నట్లయితే థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |